పాట ద్వారా సమాజంలో మార్పు

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

క్యాక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 7: వంద మాటల కన్నా ఒక్క పాట ద్వారా సమాజంలో మార్పును తీసుకురావచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఆదివారం మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్వరాభిషేకం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సాంస్కృతిక పునరుజ్జీవం నుంచి మొదలు కొని నేటి సమాజం వరకు అనేక మార్పులకు కళారంగమే దోహద పడిందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, సత్యనారాయణచారి, ఏలె సత్యనారాయణ, సరస్వతి, మౌనిక, అంబటి నాగయ్య, కస్తూరి ప్రభాకర్, కొండల్‌రెడ్డి, దాసరి రమణ, లక్ష్మయ్య, వంగాల సైదాచారి, సత్యపైళ్ల పాల్గొన్నారు.

11 నుంచి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

గుర్రంపోడ్, ఏప్రిల్ 7: మండలంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ 7వ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి 14 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని ఆలయంలో కమిటీ సభ్యులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. 11న గణపతి పూజ,12 న దీక్షాహోమం, పంచ సూక్త హోమం, మూల మంత్ర హోమం,13న ధ్వజ స్తంభ పున:ప్రతిష్ఠాపన ,కల్యాణం, 14న గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించనున్నట్లు చెప్పారు.

కార్యక్రమం లోఆలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు గాలి సరితారవికుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, ఆలయ అర్చకులు మోపోజు కిరణాచార్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఖురాన్ పఠించిన యువకుడికి స్కూటీ బహూకరణ

మౌలానా అతిక్కుల్ రహమాన్‌కు స్కూటీ బహూకరించిన ముస్లిం యువకులు

మిర్యాలగూడటౌన్,ఏప్రిల్ 7 : రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ ప్రతి రోజు ఖురాన్ పఠనం చేసిన మౌలానా అతిక్కుల్ రహమాన్‌కు పట్టణానికి చెందిన ముస్లింలు స్కూటీని బహుమతిగా అందించారు. రంజాన్ బహుమతిగా శబ్బేఖదర్ సందర్భంగా శనివారం రాత్రి కౌన్సిలర్ జావెద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30రోజుల పాటు దివ్యఖురాన్ చదివి వినిపించినందుకు ఈ బహుమతి అందించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో మర్కజ్ పాషా,ఎండి ఇస్మాయిల్ ,జానీ, అజహర్, సోహేల్,అసద్, ప్యాయజ్, పండు, సాధిక్, నవాజ్, షఫీ, ఫేహీం,అకీబ్ పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ జన జాతర పోస్టర్ ఆవిష్కరణ

పూలే అంబేద్కర్ జన జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న పాలడుగు నాగార్జున

రామగిరి, ఏప్రిల్ 7: మహనీయుల జయంతులను పురస్కరించుకుని ఏప్రిల్ 13న నల్లగొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే జన జాతర పోస్టర్‌ను కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనజాతర సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి రక్తదానం చేస్తామన్నారు. అలాగే సెమినార్ ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో గాదె నర్సింహ, రవీందర్, రవి, సుదర్శన్ పాల్గొన్నారు.

బాణాసంచా పేలుడు ఘటనలో గాయపడిన వ్యక్తి మృతి

చిట్యాల, ఏప్రిల్ 7 : చిట్యాల మండల కేంద్రంలో ఈ నెల 6న బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు సీఐ నాగరాజు తెలిపారు. ప్రమాదంలో గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామానికి చెందిన కోటేశ్వరరావు(65) తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. కోటేశ్వర్‌రావు చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం కోటేశ్వరరావు మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

కంకరతేలి.. గుంతలు పడి..

- అధ్వానంగా సాగర్ నియోజకవర్గంలో రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

గుంతలమయంగా మారిన అనుముల మండలంలో సూరేపల్లి రహదారి

హాలియా, ఏప్రిల్ 7 : నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు కంకరతేలి, గుంతలమయంగా అధ్వానంగా తయారయ్యాయి. రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. అనుముల మండలంలో పేరూరు నుంచి వీర్లగడ్డతండా, తిమ్మాపురం నుంచి యాచారం, రామడుగు, చింతగూడెం, సూరేపల్లి రహదారులు గుంతలమయంగా మారాయి. త్రిపురారం మండలంలో రాగడప నుంచి మేగ్యాతండా, బొర్రాయిపాలెం నుంచి బడాయిగడ్డ, త్రిపురారం నుంచి మారెమ్మగూడెం, చెన్నాయిపాలెం, మాటూర్, సత్యనారాయణపురం నుంచి నీలాయిగూడెం, ముకుందాపురం నుంచి కంపాసాగర్, కొణతాలపల్లి, కామారెడ్డిగూడెం నుంచి మునగబావిగూడెం, దుగ్యాపల్లి నుంచి గుంటిపల్లి వరకు రోడ్డు అధ్వానంగా మారింది. గుర్రంపోడు మండలంలో కొప్పోలు నుంచి వట్టికోడు వరకు, చామలేడు నుంచి పిట్టలగూడెం, చామలోనిబావి, ఆమలూరు నుంచి ముక్కముల, జూనూతల నుంచి సుల్తాన్‌పురం, వెంకటాపురం వరకు గుంతలమయంగా పడ్డారు. నిడమనూరు బంకాపురం నుంచి వెనిగండ్ల, సూరేపల్లి రహదారి, తుమ్మడం నుంచి వల్లభాపురం, వడ్డెరగూడెం, ఊట్కూర్ నుంచి నందికొండవారిగూడెం రహదారులు అధ్వానంగా ఉన్నాయి. పెద్దవూర మండలంలో పెద్దగూడెం నుంచి కొత్తలూరు. పోతునూర్ నుంచి పులిచర్ల, ముత్యాలమ్మ గుడితండా వరకు గ్రామీణ రహదారులపై మొకాలలోతు గుంతలు పడ్డాయి. రోడ్డుకు మరమ్మత చేపట్టాలని నాయకులు, అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

పేరూరు సమీపంలో ఇలా..

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

హాలియా నుంచి వీర్లగడ్డవరకు రోడ్డు అంతా గుంతలమయంగా మారింది. శివరాత్రి పండుగ సందర్భంగా హాలియా నుంచి పేరూరు వరకు జాతర కోసం రోడ్డుపై గుంతలు పూడ్చారు. కానీ పేరూరు నుంచి మా ఊరి వరకు రహదారిని బాగు చేయలేదు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు నిర్వహించడమా లేక బీటీ రోడ్డు వేయాలి.

- మురళినాయక్, వీర్లగడ్డతండా

వాహనాలు దెబ్బ తింటున్నాయి

హాలియా నుంచి సూరేపల్లి వచ్చే రోడ్డు అధ్వానంగా తయారైనా పట్టించుకునే వారే లేరు. రోడ్డు అధ్వానంగా ఉండటం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయి అధికారులు స్పందించి రోడ్డుకు మరామత్తులు నిర్వహించాలి.

- జానపాటి సైదులు, వాహనదారుడు, సూరేపల్లి

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య

చందంపేట, ఏప్రిల్ 7 : మండలంలోని పొగిళ్ల గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య ఆదివారం రూ.లక్ష చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్, రోజారవినాయక్, వెంకటయ్య, శ్రీను, మోతీలాల్, గోవింద్ పాల్గొన్నారు.

గురజాలలో అపూర్వ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

శాలిగౌరారం, ఏప్రిల్ 7 : మండలంలోని గురజాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 35 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మారం సంతోష్‌రెడ్డి, యాదగిరి, విద్యాసాగర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరి, పూర్వ విద్యార్థులు గుండా రాంబాబు, వేముల వెంకన్న, తాందారి భీమమయ్య, పరశురాములు, శంకరయ్య, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

వివరాలు తెలుపుతున్న సీఐ నాగరాజు చిత్రంలో ఎస్ఐ సైదబాబు

చిట్యాల, ఏప్రిల్ 7 : గంజాయి తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ సైదాబాబు కేసు వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు చిట్యాలలోని భువనగిరి రోడ్డు క్రాసింగ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి నార్కట్‌పల్లి వైపు అనుమానాస్పదంగా వెళ్తున్నారు. వారిని ఆపి ప్రశ్నించే సమయంలో పారిపోయే ప్రయత్నం చేయడంతో సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. విచారణలో నల్లగొండ మండలం పానగల్ గ్రామానికి చెందిన కొడదల జగదీశ్, కొడదల అంజి, చిట్యాల మండలం వెలిమినేడుకు చెందిన రూపని నితన్ ముగ్గురు హైదరాబాద్‌లో గంజాయి కొనుగోలు చేసి తెచ్చి చిట్యాల, పరిసర ప్రాంతాల్లో గంజాయిలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి150 గ్రాము ల గంజాయి, పల్సర్ బైకు, మూడు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నాడు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 7: రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అని మరిచి వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌పై శనివారం తుక్కుగూడలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై అసభ్య పదజాలాన్ని వాడారని అన్నారు. కేసీఆర్ ఏనాడూ కూడా ప్రతిపక్ష నాయకులపై అసభ్య పదజాలం వాడకుండా హుందగా ప్రవర్తించాడని అన్నారు. వ్యక్తిగత దూషణలు చేస్తూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిని దిగజారుస్తున్నారని అన్నారు. డిసెంబర్ 9న రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గణేశ్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 7: భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మునుకుంట్ల గణేశ్‌ను జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడుపిట్టల శ్రీను నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా రుద్ర సంపుటీకరణ మహా యజ్ఞం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 7 : మండలంలోని చిన్ననారాయణ పురం గ్రామ సమీపంలో శంభులింగేశ్వ స్వామి ఆలయంలో యాజ్ఞికులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో రుద్రసంపుటీకరణ దిగ్గజ పాశుపత మహా యజ్ఞాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

● మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్

మర్రిగూడ, ఏప్రిల్ 7 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చౌటుప్పల్ మండలం దామెరలో గల బాలాజీ గార్డెన్స్‌లో సోమవారం మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకంట్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

ఆటో షోకు అనూహ్య స్పందన

నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో శని, ఆదివారం నిర్వహించిన మెగా ఆటో షోకు అనూహ్య స్పందన లభించింది. నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వినియోగదారులు, సందర్శకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో సందడిగా కనిపించింది.

– రామగిరి, ఏప్రిల్ 7

చిన్నారుల నృత్య ప్రదర్శన

90 శాతం రుణ సదుపాయం కల్పిస్తున్నాం

మా యూనియన్ బ్యాంక్ అతి తక్కువ వడ్డీ రేట్లతో వాహనాలకు రుణ సదుపాయం కల్పిస్తుంది. ఏదైనా వాహనం కొనుగోలు చేస్తే దాని ధరలో 90 శాతం రుణం ఇస్తున్నాం. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో షో ఆలోచన గొప్పగా ఉంది. అన్ని రకాల కంపెనీల టూ వీలర్లు, కార్లు ఒకేచోట ఉంచడంతోపాటు రుణ సదుపాయం కోసం మా బ్యాంకు స్టాల్‌కు అవకాశం కల్పించడం సంతోషంగా ఉంది.

- యుగేంధర్, యూనియన్ బ్యాంక్ ఏసీఎం

ఆటో షోకు హాజరైన జనం

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం

● సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 7: సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని ఆర్యసమాజ్ మందిరంలో ఆదివారం సమాచార హక్కు చట్టం -2005పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టంతో ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెరిగిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎర్రమాద కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సతీశ్, నియోజకవర్గ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు ఎండీ.కలీం, యాదగిరి పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్యను అధిగమించడానికి కృషి

● మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్7 : మిర్యాలగూడ డివిజన్‌లో లో ఓల్టేజీ సమస్య అధిగమించడానికి కృషి చేస్తున్నామని మిర్యాలగూడ డీఈ సంగెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్య ఆధిగమించడం కోసం సబ్‌స్టేషన్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించడం కోసం పై అధికారులకు తెలిపినట్లు చెప్పారు. పట్టణంలోని సబ్‌స్టేషన్ల అదనంగా నూతన 5 ఎం.వీ.ఏ.పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు, అలాగే త్రిపురారం సబ్‌స్టేషన్ పక్కన నూతన సబ్‌స్టేషన్ వారంలో ఏర్పాటు చేసి వినియోగదారులకు అందుబాటులో తెచ్చామని తెలిపారు.

డివిజన్ పరిధిలో ఎక్కడైనా లోఓల్టేజీసమస్య ఎక్కడైతో ఉందో అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తున్నటు తెలిపారు. కార్యక్రమంలో మారం శ్రీనివాస్, షరీఫ్,సోమచారి, శ్రీరాములు,శ్రీధర్, జనార్దన్, లచ్చయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ లక్ష్మీనర్సింహ స్వామి రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు

మర్రిగూడ, ఏప్రిల్ 7 : మండలంలోని అజిలాపురం బుగ్గ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవాన్ని ప్రజలు కనుల పండువగానిర్వహించారు. సతీ సమేతంగా రథంపై కొలువుదీరిన నర్సింహ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడి చుట్టూ ప్రదీక్షణలు చేసి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏడుదొడ్ల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మెగావత్ లాలూ నాయక్, దండేటికార్ అంజయ్య, నాయకులు రొక్కం భాస్కర్ రెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, పల్లె యాదగిరి,రామిడి మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

15 వరకు కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 7 ఫ మండలంలోని జప్తివీర్పగూడెం గ్రామ శివారులో గల కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తూ ఈనెల 15 వరకు అవకాశం ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో బాలవాటిక-3(యూకేజీలో) చేరేందుకు 32 సీట్లు ఉన్నాయని, విద్యార్థుల తల్లి దండ్రులు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని, బాలవాటికలో (ఎల్ కేసీ) లో 32 సీట్లు ఉన్నాయని, వీటిలో సీట్లు పొందగోరు తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2 నుంచి 8వ తరగతి వరకు సీట్లు ఖాళీ లేవని వివరించారు. ఎల్‌కేసీ, యూకేసీల్లో సీట్లు పొందగొరే విద్యార్థులు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.